

## గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ- బాలానగర్

గ్రామాన్నిరాష్ట్ర స్వచ్ఛ పర్యవేక్షక్ (2023) లైజల్ టీమ్ కో-ఆర్డినేటర్ శ్రీమతి శ్రీదేవి పెద్దాయపల్లి గ్రామ పరిధిలో నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడ ప్రాంగణం, సీసీ రోడ్లను, ఇంటి ముందు నిర్మించిన ఇంకుడు గుంతలు, బాత్రూం లను, అంతర్గత మురికి కాలువ లను శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు కృష్ణ రావు, ఎం పి ఓ విజయ కుమారి, సర్పంచ్ శంకర్, ఎస్ బి ఎం టీమ్ సభ్యులు, సెక్రటరీ, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్‌లో కల్వకుర్తి విద్యార్థిని స్టేట్ 3వ ర్యాంకు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని పేదింటి రైతు బిడ్డ లికొండగొర్ల ప్రవళికలి హెచ్ఈసీ ఫస్టియర్ విభాగంలో 448 మార్కులతో స్టేట్ 3 వ ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి సార్,హిస్టరీ లెక్చరర్ సదానందం గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని ప్రవళిక స్టేట్ ర్యాంక్ సాధించి కాలేజీకి, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.

# వనపర్తిలో ఒంటరి పోరే

- బీజేపీ,టీడీపీ డమ్మీ
- ప్రజలకు దూరమైన కాంగ్రెస్
- గెలుపోటములపై కమ్యూనిస్టుల ప్రభావం






వనపర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోటగా ఉంది. వ్యవసాయ శాఖ మంత్రిగా కొనసాగుతున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇలాకాలో తిరుగులేని నాయకుడిగా ప్రజలకు దగ్గరగా ఉన్నాడు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ ప్రజలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ పట్ల కొంత వ్యతిరేకత ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ శక్తులు ఏవి బలపడలేదు. ఇక బీజేపీ,టీడీపీ బీఎస్పీ పార్టీలు నామ మాత్రం గానే ఉన్నాయని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ పతినిధి

వనపర్తి నియోజకవర్గం 8 మండలాల పరిధిలో రెండున్నర లక్షల ఓటర్లు ఉన్నారు. గతంలో ఇక్కడి నుండి టిడిపి , కాంగ్రెస్ ల నుండి ప్రాతినిధ్యం వహించేవారు. వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా నిరంజన్ రెడ్డి విజయం సాధించడంతో రాష్ట్ర మంత్రివర్గంలో చోటు సంపాదించి వ్యవసాయ శాఖ మంత్రిగా నిరంజన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో రాష్ట్ర రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పని చేయడంతో పాటు జిల్లా పై మంచి పట్టు పెరిగింది. నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామం తిరుగుతూ గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో చేపట్టిన ఇరిగేషన్ కాలువలను పూర్తి చేయించడం లోని సాగునీరు రప్పించడంలోనూ కీలక పాత్ర పోషించాడని నీల నిరంజన్ రెడ్డిగా పేరు సంపాదించాడు. నిరంజన్ రెడ్డికి ప్రత్యర్థయంగా రెండో క్యాడర్ లేకపోవడంతో ఏక్ నిరంజన్ గా జిల్లాలో మంచి పట్టు సాధించాడు.

**కాంగ్రెస్లో తప్పని వర్గ పోరు**

వనపర్తి రాజకీయాల్లో కనీవినీ ఎరుగని రీతలో స్నేహశీలి మృదుస్వభావిగా పేరు గడిచిన చిన్నారెడ్డి పలుమార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. దీనికి తోడు చిన్నారెడ్డి వైయస్ రాజశేఖర్ రెడ్డి రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి మంత్రివర్గంలో పనిచేసిన సుదీర్ఘం అనుభవం ఉంది. అంతేకాకుండా ఏఐసీసీ జాతీయ కార్యవర్గ నాయకునిగా కూడా కొన సాగుతున్నారు. అయితే స్థానిక రాజకీయ పరిణామాల క్రమంలో చిన్నారెడ్డి నియోజకవర్గంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ జనానికి కొంత దూరమయ్యారు. ఫలితంగా ప్రస్తుతం కాంగ్రెస్ పట్టును కోల్పోవాల్సి వచ్చింది. రెండో క్యాడర్గా ఉన్న నాయకత్వం బీఆర్ఎస్ లో చేరడంతో ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ను బలోపేతం చేసే ప్రయత్నం పార్టీ గానీ, నాయకత్వం గానీ పట్టించుకోలేదు. దీంతో కాంగ్రెస్ కేడర్ అంతా బీఆర్ఎస్ వైపు మళ్ళింది. ప్రస్తుతం క్యాడర్ అంతా దెబ్బ దినంతో పాత నాయకులు కాంగ్రెస్ అభిమానులు మాత్రమే పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. సెకండ్ కేటగిరిగా ఉన్న నాయకులు కూడా వివిధ కారణాల రిత్య స్థానికంగా లేకపోవడంతో పార్టీ నాయకుడెవరో తెలియక ప్రజలు టిఆర్ఎస్ వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని కింది స్థాయి నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏఐసీసీ సభ్యునిగా కొనసాగుతున్న చిన్నారెడ్డి తో పాటు యూత్ కాంగ్రెస్ బాధ్యతలు చూస్తున్న శివసేనారెడ్డి పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ను ఆశిస్తున్నారు. మొన్నటివరకు టిఆర్ఎస్ లో ఉన్న మెగా రెడ్డి అసమ్మతి వర్గంగా బయటికి వచ్చి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఇక టిడిపి నుంచి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్రం విడిపోవడంతో ఎ ా రీ ్ర ని అంటిపెట్టుకొని ఉన్నప్పటికీ బలోపేతానికి కృషి చేయలేదు. ప్రస్తుతం టిడిపిని వదిలి కాంగ్రెస్లోలో చేరే అవకాశాలు ఉన్నాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

బీజేపీ నుంచి గతంలో ఎన్నడూ కూడా ఎమ్మెల్యేగా గెలుపొందిన పరిస్థితులు లేవు. ప్రస్తుతం టిఆర్ఎస్ హవా కొనసాగుతున్నా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందుంచి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగే ప్రయత్నాన్ని జిల్లా బిజెపి నాయకులు ముమ్మరం చేశారు. ఈసారి వనపర్తి జిల్లా బిజెపి నుంచి ఎమ్మెల్యే క్యాండిడేట్లుగా ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి అన్న రెడ్డి పోటీలో ఉండే అవకాశం ఉందని కార్యకర్తల నుంచి ఆశాభావం వ్యక్తం అవుతుంది.

అలాగే రాష్ట్రంలో కొత్తగా బీఎస్పీ నాయకులు పార్టీని విస్తరించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ లో చేరడంతో వనపర్తి జిల్లాలోని ఆ పార్టీ వైపు బడుగు బలహీన వర్గాల నాయకులు మొగ్గు చూపుతున్నారు. వనపర్తిలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వి ఆర్ ఎస్ తీసుకున్న చె న్న రాములు అసెంబ్లీ కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించి పార్టీని విస్తరించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే కాంగ్రెసు టిఆర్ఎస్, టీడీపీ వర్గాల్లోని అసమ్మతి నాయకులతోపాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులను పార్టీలోకి కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు.పార్టీ పటిష్టంగా లేక పోయినప్పటికీ ఎమ్మెల్యే కాండేట్గా ఓట్లను చీల్చి తమ సత్తాను చాటాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.అసమ్మతి వర్గాన్ని అంతా కూడగట్టేందుకు ఆయా వర్గాల నాయకులను బాధ్యులుగా నియమిస్తోంది.

**కీలకం కానున్న కమ్యూనిస్టులు**

వనపర్తి నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీల సానుభూతిపరులు ప్రజాసంఘాల నాయకుల ఓటు బ్యాంకు కీలకంగా మారనుంది. వనపర్తి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలకు అను బంధంగా ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉన్నాయి. సంఘాల్లో పనిచేస్తున్న నాయకులు ఆయా సామాజిక వర్గాలను ప్రభావితం చేయనున్నారు.ఇందులో ప్రధానంగా ట్రేడ్ యూనియన్లు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలతో పాటు నాయకులు కార్యకర్తలు ఓటు రాష్ట్ర రాజకీయ పరిణామాలను బట్టి మారనుంది.

## అధికారాన్ని అడ్డంపెట్టుకొని రాహుల్ గాంధీ పై కక్షసాధింపు'

- టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్ప డుతున్నారని టీపీసీసీ ఉపా ధ్యక్షులు ఒబేదుల్లా కోత్వాల్ ఆరోపించారు. జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీని ఎట్టి పరిస్థితుల్లో పార్లమెంట్లో రాకుండా చేయడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు విమర్శించారు. గతంలో చాలామంది ప్రధాన మంత్రులపై వ్యాఖ్యలు చేశారని, ఇలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. దేశంలో స్వేచ్ఛగా మాట్లాడలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నదని ఆరోపించారు. భారత్ జోడోయాత్రతో రాహుల్ గాంధీ దేశంలోని ప్రజలను ఐక్యం చేశారని తెలిపారు. రాహుల్ గాంధీ పట్ల కేటీఆర్ మాటలు హాస్యా స్పదంగా ఉందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే సెంటిమెంట్ తో కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు.సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముది రాజ్, వినోద్ కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు బెక్కరి అనిత, సీజే బెనహర్, సాయిబాబా, అజ్మత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ దుస్తులు పంపిణీ చేయాలి

నవతెలంగాణ - హన్వాడ



విద్యార్థులందరికీ దుస్తులు పంపిణీ చేయాలని జిల్లా విద్యాధికారి రవీందర్ సూచించారు శుక్రవారం మండల రిసోర్స్ భవనంలో నాలుగు మండలాల ఎంఈఓ ల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి రవీందర్ మండల పరిషత్ అధ్యక్షులు బాలరాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పంపిణీ చేయాలని అన్నారు దుస్తులు నోట్ బుక్స్ పుస్తకాలు పంపిణీ చేయాలని సూచించారు బడిబాట కు సంబంధించినవి నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజు నాయక్ గండేడ్ మండల ఎంఈఓ వెంకటయ్య ఎఫ్ ఎల్ ఎన్ అధికారి నాగ్య నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలి




**మిడ్జిల్ :** ఎస్సీ, వర్గీకరణ సాధించడం కోసం మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ భవనం దగ్గర దండోరా జెండా ఎగరావేసి అనంతరం మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ 58 వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాదిగ మాట్లాడుతూ,గత 29 ఏళ్లుగా సామాజిక ఆర్థిక రాజకీయ రుగ్మతలు తొలగించి ఆధిపత్యం,పెత్తనం లేని నూతన వ్యవస్థ నిర్మాణం కోసం, ప్రజా సంక్షేమం కోసం అనేక ఉద్యమాలను నడుపుతూ మాదియా మాదిగ ఉపకులాలతోపాటు అన్నగారిని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం స్థిరస్థాయిగా మిగిలిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కావలి వెంకటయ్య,రవీంద్ర,,సురేష్,రవి, జంగయ్య రాజు పరమేష్ వంశీ, శేఖర్, రామకృష్ణ, రాములు, విష్ణు,శివ, సాయి,మనోజ్,రజిత, లక్ష్మమ్మ,లక్ష్మి, బాలయ్య, రాములు,లక్ష్మయ్య,బాలు,శివ పాల్గొన్నారు...

**పెద్దకొత్తపల్లి :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చెల్లెపాటీ రాజమౌళి మాదిగ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు అగ్ర స్వామి మాదిగ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు సమావేశాలలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని, 59 ఉపకులాలకు న్యాయం జరిగేలా బిల్లును పాసు చేయాలని అలాగే విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలోనే కాకుండా అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లె రామకృష్ణ మాదిగ, మండల అధ్యక్షులు మిద్దె కృష్ణయ్య మాదిగ, మండల నాయకులు కే నరసింహ మాదిగ, బొల్లె నిరంజన్ మాదిగ, కర్తల అర్జున్ మాదిగ, నాగ శేషు మాదిగల్లు పాల్గొన్నారు.

**ఊరుకొండ :** ప్రతి ఒక్కరు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కలిసికట్టుగా పాల్గొని ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలని.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధక్షులు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో పయనించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ధార రాధాకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ 29 వ ఆవిర్భావ వేడుక మరియు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి 58వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాధాకృష్ణ ,ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య మాదిగ, రాజు మాదిగ, ఇప్పపాడు యాదయ్య మాదిగ, కొమ్ము శీను, బంగారయ్య, శ్రీను, దయాకర్, ఆసన్న, వివిధ గ్రామాల ఎంఆర్పీఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి: ఎస్పీ

నవతెలంగాణ - ఊరుకొండ

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించాలని.. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులను సాదరంగా ఆహ్వాని ంచి సకల వసతులు కల్పించడంతోపాటు న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ మనోహర్ అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగా ఊరుకొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. స్థానిక ఎస్సై నరేష్ ను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల సంతృప్తి చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్పీ వెంట డి.ఎస్.పి గిరిబాబు, సీఐ ఆంజనేయులు, స్థానిక ఎస్సై బి.నరేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలు అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం : జడ్పీటీసీ



నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామాలు అభివృద్ధే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రాజకీయాల కతీతంగా అన్ని గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుందని జడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శుక్రవారం మండలంలోని రాణిపేట గ్రామంలో ఎంపీపీ సుదర్శన్ తో కలిసి నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి 20లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానరహదారి ఉన్న రాణి పెట్ గ్రామాన్ని పంచాయతి గా ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వాలను ఎమ్మెల్యే లను ప్రజా ప్రతినిధులను ఎన్నోసార్లు అడిగిన పట్టించుకోలేదు. కాని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కెసీఆర్ సారథ్యంలో మాజీ మంత్రి వర్యులు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి కృషితో నూతన గ్రామ పంచాయతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉన్న పాలకుల నిర్లక్ష్యంతో రాణిపేట గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం 50లక్షల రూపాయలు, మిని ,ఏర్పాటుకోసం 20 లక్షల రూపాయలు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు ,ప్రాథమిక పాఠశాలలో నూతన భవనాల నిర్మాణం కోసం15 లక్షల రూపాయలతో పనులు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అబివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు నిరంజన్, , సంయుక్త రాణి జైపాల్ రెడ్డి మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి,ఉప సర్పంచ్ రామచంద్రయ్య, పంచాయతి కార్యదర్శి సుదర్శన్, నాయకులు జగన్, అమీర్,రాజు,భద్రయ్య, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని గిరిజన హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్ కోరారు. శుక్రవారం హాస్టల్ అడ్మిషన్ కొరకు వచ్చిన గిరిజన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలి వినతి పత్రం ఇచ్చారు. గిరిజన విద్యార్థులకు వసతి కల్పించాలంటూ డిటిడిఓకు వినతిపత్రం అందించారు అడ్మిషన్ కొరకు వచ్చిన ఇంటర్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న గిరిజన విద్యార్థులకు కళాశాల వసతి గృహంలో అడ్మిషన్లు తీసుకోకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తీసుకొని హాస్టల్ దగ్గరకు అడ్మిషన్ కొరకు వచ్చిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భగత్ నాయక్ శివనాయక్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదును స్వీకరించాలి

నవ తెలంగాణ- బాలానగర్

పోలీస్ స్టేషనుకు వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించాలి వారికి వెంటనే సమస్య పరిష్కరించాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు . శుక్రవారం సాయంత్రం బాలానగర్ పోలీస్ స్టేషను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా మలుపుల వద్ద బ్రాడ్ గేట్లు ఏర్పాటు చేయాలని సూచించారు . పెండింగ్ ల ఉన్న ఫిర్యాదులను పరిష్కరించాలని ఆయన అన్నారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను సీసీ కెమెరాలు ద్వారా నేరాలు-ఘోరాలు జరగకుండా చూసే బాధ్యత మన అందరిని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న మొక్కలకు నీటి సరఫరా చేయాలని అన్నారు. ఆయన వెంట మహబూబ్‌నగర్ డీఎస్పీ మహేష్ డిసిఆర్బి రమణారెడ్డి.జడ్చర్ల రూరల్ సిఐ జంబులప్ప. మహబూబ్‌నగర్ బదిలీపై వెళ్లిన ఎస్సై జయ ప్రసాద్. బాలానగర్ ఎస్ఐ శ్రీనివాస్. రాజాపూర్ ఎస్ఐ వెంకట్ రెడ్డి పలువురు ఉన్నారు.

# జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు
- పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తూ వేతనాలు పెంచాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెకు రెండో రోజు ఆయన పాల్గొని మాట్లాడారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటా యించాలని తెలిపారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షులు జంగయ్య, మల్లేష్, యాదయ్య, బాలస్వామి, వెంకటేష్, రాములు, శ్రీను రాములు, మైబు ,ఉషయ్య ,పెంటయ్య, భాగ్య, రాములమ్మ పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ :** గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రెండవ రోజు సమ్మె మహబూబ్ నగర్ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె కొనసాగింది కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ (సిఐటియు ఏఐటీయూసీ టిజికెటియు) నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ..రాష్ట్ర వ్యాప్తంగా నిన్నటి నుండి గ్రామపంచాయతీలలో పనిచేసే కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ , సీఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, ఐఎఫ్టియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట రాములు జిల్లా ఉపా ధ్యక్షుడు కార్యదర్శి హనుమంతు గ్రామపంచాయతీ కార్మికులు పాండు, నాగేష్, బాల నాగయ్య, వెంకటయ్య, వెంకట్ రాములు, ఉషనయ్య, రమేష్, నాగప్ప, నాగేష్, కొండప్ప, జారిన, కృష్ణయ్య, మదిలేటి సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ :** గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె మండల కేంద్రాలలో కొనసాగుతుంది. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా2వ భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల మండల కేంద్రాలలో గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వి. కురుమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19000 వేతనం చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15600 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల అధ్యక్ష కార్యదర్శులు ఏ. మైబు,జి. నారాయణ,వేముల మధు,హనుమంతు, వెంకటేశ్వర్లు రవిసాగర్ కార్మికులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు**



గ్రామపంచాయతీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం నవాబ్‌పేట మండల కేంద్రంలో సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘం జిల్లా కార్యదర్శి కురుమయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు మాట్లాడుతూ బేసి రత్తుగా గ్రామపంచాయతీ కార్మికులందరికీ క్రమ బద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మయ్య శివకుమార్ పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్లు నిర్వహిస్తున్న సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడియాల మోహన్ తెలిపారు శుక్రవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్లు చేస్తున్న సమ్మెశిబిరం దగ్గరకు వెళ్లి ఆయన మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను పోషిస్తున్నారన్నారు. రాత్రింబవళ్లు పనిచేస్తూన్న వారికి కనీస వేతనం అందడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు పరచాలని తెలిపారు. ధనిక రాష్ట్రమైనా తెలంగాణలో గ్రామపంచాయతీ వర్కర్లకు మాత్రం కనీస వేతనం దక్కడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారాంతపు సెలవులు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.






## విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం: ఏఐఎస్ఎఫ్

**మహబూబ్ నగర్ :** విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో రాష్ట్ర ప్రభు త్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్,రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థలు ప్రారంభమై నేటికి దాదాపు 25 రోజులు గడుస్తున్న ప్రభుత్వ స్కూళ్లలో సంక్షేమ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకుండా సిగ్గుచేటని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమై నేటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ దాంతోపాటు, మధ్యాహ్న భోజనం కొత్త మెనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎక్కడ కూడా అమలు కావడం లేదని ఆయన అన్నారు. అదే విధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులలో రూపంలో విద్య సంస్థలు యజమానులు పీడిస్తున్న విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయకపోతే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ ,నరసింహ ,మధు, నరేందర్, రవి ,శంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.



**కందనూలు :** నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ బీసీ హాస్టల్లో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. . ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మధు గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్ ఓం ప్రకాష్ మధు సురేష్ వరుణ్ పాల్గొన్నారు

నవతెలంగాణ
వనపర్తి
2
శనివారం 8 జులై 2023

## విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంది : కలెక్టర్



వనపర్తి : కేజీబీవీ అమరచింతలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు త్వరగా కోలుకుంటున్నారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున నుంచే అమరచింత కేజీబీవీ బాలికల పాఠశాలలో కొందరు విద్యార్థినులు వాంతులు, విరేచనాలతో అనారోగ్యానికి గురికావడంతో వెంటనే కొంతమందిని అమరచింత మరికొంత మందిని వనపర్తి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ హుటాహుటీనా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డుల వారీగా తిరుగుతూ వైద్యం జరుగుతున్న తీరును, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో సమీక్షించారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదని విద్యార్థులకు భరోసా కల్పించారు. ఫుడ్ పాయిజనింగ్ కు గల కారణాల పై పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందజేస్తామని అన్నారు. వసతి గృహాలు, కే.జి.బి.వి.లలో వంటలు చేసేటప్పుడు పరిశుభ్రత పాటించకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని, పరిశుభ్రతపై తగు ఆదేశాలు జారీ చేస్తామని వెల్లడించారు.

## తపాల శాఖ ద్వారా విదేశాలకు పార్సెల్ సౌకర్యం

వనపర్తి రూరల్ : వనపర్తి తపాలా కార్యాలయంలో విదేశాలకు పార్సెల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు డివిజనల్ పర్యవేక్షకులు బీ. పెద్ద వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తపాలా సిబ్బంది ఆధ్వర్యంలో వినియోగదారులకు విదేశాలకు పంపే పార్సిళ్లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో వినియోగదారులు విదేశాల్లో ఉండే తమ బంధువులకు ఇతర అవసరాలకు తపాలా శాఖ ద్వారా పార్సిల్ పంపుకునే వెసులుబాటును తపాలా శాఖ జూలై1 నుంచి ప్రారంభించిందని, వినియోగదారులు తమ జీఎస్టీ నెంబర్ పాన్ కార్డుతో ఎగుమతి దిగుమతి కోడ్ రిజిస్ట్రేషన్ చేయించుకొని కరెంట్ బ్యాంకుఖాతా అనుసంధానంతో ఇంటి నుంచే వెబ్ పోర్టల్ ద్వారా పార్సిల్ బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత తపాలా సిబ్బంది వినియోగదారుల నుంచి పార్సిల్ తీసుకొని విదేశాలకు పంపిస్తారన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ జుబేర్ పోస్టుమాస్టర్ శివ కుమార్, తపాల సిబ్బంది రేణుక ,రామ్ రెడ్డి , మల్లేష్‌లు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం



వనపర్తి : వనపర్తి జిల్లాలోని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకంలో నిబంధనలు సడలించి అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. డి. జబ్బార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని మున్సిపల్ పట్టణాలలో నిరుపేదాలంతా ఇండ్లు లేక కిరాయి ఇళ్లలో నివసిస్తున్నారన్నారు. గతంలో ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారన్నారు. కానీ ఇప్పటివరకు వారికి స్థలాలను చూయించలేదని అన్నారు. వనపర్తి పట్టణంలో 2008 సంవత్సరంలో 685 మంది పేదలకు సర్వేనెంబర్ 974 వనపర్తి శివారులో, అదేవిధంగా అప్పాయిపల్లి శివారులో సర్వేనెంబర్ 143, 145 లలో పట్టాలిచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా అమరచింత మండలంలో సర్వేనెంబర్ 586, 587లలో 1998లో ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం 14 ఎకరాల 37 గుంటల భూమి కొన్నదన్నారు. కొందరికి పట్టాలు కూడా ఇచ్చిందని, కానీ నేటికీ స్థలాలు చూపలేదని అన్నారు. అట్టి భూమిలో 500 మంది పేదలు 2022 సంవత్సరం నుంచి గుడిసెలు వేసుకుని స్థిర నివాసం చేస్తున్నారన్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా నేటికీ సమస్యను పరిష్కరించడం లేదని అన్నారు. కొత్తకోట మండలంలో 1994లో సర్వే నెంబర్ 492లో బీడీ కార్మికులకు 120 మందికి ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చారన్నారు. అక్కడ గుట్ట ఉండటం వల్ల ఇంటి నిర్మాణానికి వసతులు లేక నిర్మించుకోవడంలేదని, వెంటనే వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తకోట లో కుమ్మరి కుంటలో ప్రభుత్వ భూమి మూడు ఎకరాల 21 గుంటలు బీడు భూమిగా ఉన్నదని, అట్టి స్థలంలో అర్హులందరికీ పట్టాలు ఇచ్చి భూమి చూపాలని అన్నారు. సర్వే నెంబర్ 93, 94, 95, 96 లలో రెండు ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి 92 మందికి ఇండ్ల స్థలాల పట్టాలిచ్చారని, కానీ నేటికీ వారికి స్థలాలు చూపలేదన్నారు. పెబ్బేర్ మండలం గుమ్మడం గ్రామంలో 5 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం చూపినా నేటికీ పంచలేదని, అట్టి భూమి అన్యాక్రాంత మవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నంబావి మండలం వెల్దండ గ్రామంలో సర్వేనెంబర్ 145, 195 లలో 8 ఎకరాలు, అదేవిధంగా పెద్దదగడ గ్రామంలో సర్వేనెంబర్ 30లో 4 ఎకరాల2గురుంటలు, వెల్టూరు గ్రామంలో సర్వేనెంబర్ 442, 445 లలో ఆరు ఎకరాల30 గుంటల భూమిని గతంలో ప్రభుత్వం కొని పడావుగా ఉంచింది, అట్టి భూమిలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాల పట్టాలిచ్చి స్థలాన్ని చూడాలన్నారు. మదనపురం మండల కేంద్రంలో మార్కెట్ యార్డు పక్కన ఖాళీ ప్రభుత్వ స్థలంలో పేదల గుడిసెలు వేసుకొని ఐదు నుంచి ఆరు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. పానగల్ మండలం కేతపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 627 లో 329 మందికి 1990లో ఇండ్ల స్థలాల కోసం పట్టాలిచ్చారని వారందరికీ సర్వే చేసి హద్దులు చూపించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, గతంలో ఇంటి స్థలాల కోసం పట్టాలు ఇచ్చిన వారిలో అర్హులైన వారిని గుర్తించి వారికి ఇంటి స్థలాలను కేటాయించడం జరుగుతుందని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జీఎస్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేయాలి : ఎస్పీ



వీపనగండ్ల : పోలీసులు విధుల పట్ల అంకితభావంతో చేయాలని ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిస రాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్పీకి ఎస్ఐ వివరించారు. అక్కడి పరిసరాలను పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతిరోజు పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధుల పట్ల అంకితభావం కలిగి ఉండాలని, ప్రజలకు ఎ ప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్లోని కేసుల వివరాల నమోదు తదితర విషయాలపై అడిగి తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటీషన్‌ను ఆన్లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాహనాలకు సంబం ధించిన ధ్రువపత్రాలు , రిజిస్ట్రేషన్ ,ఇన్సూరెన్స్ , పొల్యూషన్ తదితర పత్రాలు వాహనదారులు కలిగి ఉండా లన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రామన్‌గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మోటార్‌సైకిల్ ఇవ్వాలి

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మదన్, నిక్సన్




వనపర్తి : భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మోటార్ సైకిల్ ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధం మదన్, బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. గత సంవత్సరం అసెంబ్లీలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రకటించిన విధంగా భవ న నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇస్తామని హామీని అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులచే ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్, జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ మాట్లాడారు. 2009 సంవత్సరంలో లేబర్ కార్డులు పొందిన వారికి రెన్యువల్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కే వెంకటయ్య, పి శ్రీను, డి కురుమన్న, నరసింహ, రాబర్ట్, బాలస్వామి, అబ్దుల్లా, మంద మన్నెము, ఆశన్న, కురుమూర్తి, రాజు, రామాచారి పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి రాకను నిరసిస్తూ రాస్తారోకో..

ఆత్మకూర్ : అమరచింతలో శుక్రవారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ జిల్లాకు రావడాన్ని నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేయ లేదని.. అదేవిధంగా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయకపోవడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక మం లో సీపీఐ నాయకులు రాబర్ట్,వివిధ సంఘ నాయకులు మషన్న, రవీందర్ ,ఎర్రన్న, హనుమంతు, దేవరాజ్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం తిని..
# విద్యార్థులకు అస్వస్థత

- ఆసుపత్రికి తరలింపు
- పరామర్శించిన ఎమ్మెల్యే, అధికారులు
- విద్యార్థి, ప్రజాసంఘాల ధర్నా









వనపర్తిలో..

ఆత్మకూర్ : కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన అమరచింత మండలం పాంరెడ్డి పల్లి గ్రామ సమీపంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్నది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి... కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొత్తం270 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే రోజు మాదిరిగానే గురువారం రాత్రి వంకాయ, సాంబారు తిన్నారు. అయితే తెల్లవారుజామున నుంచి విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాలు రావడంతో విద్యార్థులు సిబ్బంది దృష్టికి తీసుకువచ్చారు.ఏమి కాదు అని సిబ్బంది పేర్కొన్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు .అయితే ఒక్కసారిగా ఉదయం 40మంది విద్యార్థులకు ఒక్కసారిగా కడుపునొప్పి, విరోచనాలు రావడంతో సమీపంలోని అమరచింత ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పెద్దగా సదుపాయాలు లేకపోవడంతో హుటాహుటీనా ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికి సమ యం ఉదయం కావడంతో పూర్తిస్థాయి సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు సహాయక చర్యలో పాల్గొన్నారు. డాక్టర్ అక్షయ్‌కుమార్ , సాజిదా బేగం, సిబ్బందితో చికిత్స ప్రారంభించారు. సమాచారం అందుకున్న మరి కొంతమంది డాక్టర్లు ఆసుపత్రికి చేరుకొని వైద్య సేవలు అందించారు. విద్యార్థులలో 8 గురికి కొద్దిగా అస్వస్థత ఎక్కువగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వనపర్తి జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు.

**పరామర్శించిన ఎమ్మెల్యే..**

కేజీబీవీలు విద్యార్థుల అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి విద్యార్థులను పరామర్శించారు, విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.అనంతరం అమరచింత సమీపంలోని కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడి వంట సామాగ్రిని, వంట వస్తువులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అధికారులతో పూర్తి స్థాయి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

**పరామర్శించిన అధికారులు..**

ఈ విషయం తెలుసుకున్న జిల్లా , వివిధ మండలాల అధికారులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.అమర చింత తాహసీల్దార్ షేక్ చాంద్ పాషా ,ఆత్మకూర్ తాహసీల్దార్ సింధుజ, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, విద్యార్థులను పరా మర్శించారు. జిల్లా వైద్య అడిషనల్ అధికారి శ్రీనివాసులు స్వయంగా విద్యార్థులను ఒక్కొక్కరిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య బృందం పరిమళ, రామచంద్రరావు ,సాయినాథ్ రెడ్డి, , జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ తదితరులు ఉన్నారు. అనంతరం మధ్యాహ్నం విద్యార్థులు కోలుకోవడంతో తిరిగే కేజీబీవీకి పంపించారు. అదేవిధంగా కేజీబీవీలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్నారు.

**విద్యార్థి, ప్రజాసంఘాల ధర్నా..**

అమరచింత మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురి కావడంపై పలు విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఈ ఘటనకు కారకులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి మద్దతు పలికారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ. రాఘవేంద్ర, పీడీఎస్‌యూ జిల్లా సహా కార్యదర్శి వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహకార దర్శి రాఘవ, సీపీఎం ఆత్మకూరు మండల కార్యదర్శి శ్రీహరి, నందిమల్ల ఎంపీటీసీ హనుమంతు, సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి మోషా, ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం నాయకులు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

**కేజీబీవీ ఎస్ఓను సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

వనపర్తి : వనపర్తి జిల్లా అమరచింత మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినుల ఫుడ్ పాయిజన్‌కి కారణమైన ఎస్.ఓ స్వప్నను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది డిమాండ్ చేశారు.శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్‌కు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ కు వినతి పత్రం అందించారు. ఫుడ్ పాయిజన్కు గురైన విద్యార్థినిలను వనపర్తి జిల్లా ఆసుపత్రిలో ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడారు. గతంలో అనేకసార్లు సమస్యల పట్ల ఎస్.ఓ దృష్టికి తీసుకెళ్లిన పట్టనట్లు వ్యవహరించడంతో పాటు విధులపట్ల, విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్‌ను కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యుగంధర్, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- రెండోరోజు కొనసాగిన జీపీ కార్మికుల సమ్మె


వనపర్తిలో..


ఆత్మకూర్‌లో..

వనపర్తి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా వనపర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుండి గ్రామ పంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మిక సంఘాలను కలుపుకొని జూలై 6వ తేదీ నుండి గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి దిగారని పేర్కొన్నారు. జులై 7న అధికారులు తొలగిస్తామని బెదిరింపులకు చేస్తున్నారన్నారు. ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ , సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎన్. రాములు, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి మండల నాయులు రాములు, రాజు, రామ్ చెందర్, సతీష్, హన్మంతు నాయక్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

**కొనసాగిన సమ్మె ..**

ఆత్మకూర్: ఆత్మకూర్ ,అమర చింత మండల కేంద్రాలలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శుక్రవారం రెండో రోజు కొనసాగింది. అమరచింత పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి సీ.రాజు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్, రమేష్ పాల్గొని మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల క్రితం 43 రోజులు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేసి రూ.8500 జీతం సంపాధించుకున్నారని, అప్పటినుంచి ఇప్పటివరకు జీతాలు పెంచమని వేడుకుంటున్న ప్రభుత్వం పెడచెవిన పడుతుందని ఆరోపించారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల నాయకులు సురేష్, చేన్నయ్య, నరసింహ, శ్రీను ,రాజు ,మొగిలి, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో..**

ఆత్మకూరు పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శుక్రవారం రెండో రోజు కొనసాగింది.సీఐటీయూ జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19000 చెల్లించడంతోపాటు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

**సమ్మె విచ్ఛిన్నం కోసం రాష్ట్ర ప్రభుత్వం కుట్ర..**

చిన్నంబావి : తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర ఐఎఫ్‌టీయూ , సీఐటీయూ, ఏఐటీయూసీ,టీజీబీకేయూ జేఏసీ పిలుపు మేరు..మండలకేంద్రంలో చేపట్టిన సమ్మె శుక్రవారం నాటితో రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మండల ప్రధాన కార్యదర్శి రాజు అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మొదటిరోజు సమ్మె విజయవంతతో ప్రభుత్వ యంత్రాంగం కార్మిక వర్గాన్ని బెదిరింపులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి, మంత్రి, సంబంధిత అధికారులు తక్షణమే రాష్ట్ర జేఏసీ తో చర్చలు జరిపి 14 డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత నెల 5న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కి ఇచ్చిన సమ్మె నోటీసుపై స్పందించని కారణంగా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో వేలాది మంది కార్మికులు సమ్మెకు దిగారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం వివిధ కేటగిరి పద్ధతిలో రూ. 15600, రూ.19500లు అమలు చేయాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికు లకు రూ.10 లక్షలు చెల్లించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ ,గ్రాట్యువిటీ అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గోవిందమ్మ , మానస ,పద్మ, నాగన్న , భాష , బాలపీరు ,శీను, రవి, ఎల్లయ్య ,రాముడు, కురువమ్మ, చెన్నమ్మ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

**వేతనాలు పెంచాలి..**

వీపనగండ్ల : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో చేపట్టిన సమ్మె శుక్రవారానికి రెండో రోజుకి చేరింది.బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సీఐటీయూ మండల కన్వీనర్ రంజాన్ అలీ మాట్లాడుతూ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని , మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. సమ్మెకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు బాలకృష్ణ చారి, సీఐటీయూ మండల నాయకులు రంగ స్వామి, రాముడు, నవీన్, రామన్ గౌడ్, గ్రామపంచాయతీ నాయకులు వెంకటయ్య, కృష్ణారెడ్డి, రాజన్ గౌడ్, తిరుపతయ్య కృష్ణయ్య, నరసింహ, ఈశ్వర మ్మ, గంగమ్మ, రాములమ్మ, సుంకులమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చిన్నంబావిలో..


వీపనగండ్లలో..

## రెండో విడత గొర్రెల పంపిణీ



ఆత్మకూర్ : అమరచింత మండలంలోని కొంకణివానిపల్లి గ్రామంలో శుక్రవారం మల్లికార్జున యాదవ్ సంఘానికి గొల్ల కురుమలకు రెండు విడత కింద మంజూరైన గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సరోజ వెంకటయ్య ,అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ , నాగభూషణం గౌడ్, అమరచింత మండల పరిషత్ ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రఫీ, టీఆర్ఎస్ నాయకులు ఎస్.ఏ.రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యాదవ్ సంఘ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ గ్రామర్ స్కూల్లో రెడ్ డే

పెబ్బేరు : విద్యార్థులు చదువుతో పాటు అన్ని ఆక్టివిటీస్‌లో పాల్గొనాలని బ్రిలియంట్ ప్రిన్సిపాల్ వీ. జార్జ్ సూచించారు. శుక్రవారంబ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ పరిధిలో రెడ్ డే వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు రవీందర్, శ్రీకాంత్, జయలక్ష్మి,ఉమా విద్యార్థులు పాల్గొన్నారు.

## జనాధారణ చూసి ఓర్వలేకే..కుట్రపూరిత చర్యలు

పెబ్బేరు : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి వస్తున్న జనాధారణ చూసి ఓర్వలేకే కేంద్రం ఇటువంటి దుశ్చర్యలను అవలంబిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి ఎద్దేవాచేశారు. శుక్రవారం పెబ్బేరు మోడీ ఇంటిపేరు వ్యవహారంలో పరువు నష్టం కేస్ ఎదుర్కొంటున్న రాహుల్ గాంధీపై వివక్షపూరితంగా గుజరాత్ హైకోర్టు సింగిల్ బెంచ్ సమర్థించడాన్ని నిరసిస్తూ పెబ్బేరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి ,జైపాల్ రెడ్డి , టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గంధం సునిల్ , మాజీ డైరెక్టర్ రాములు , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బాలచందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రజక నరసింహ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వినయ్, కంచిరావుపల్లి గ్రామాధ్యక్షుడు రాముడు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి ప్రసాద్, గంధం అంజి, రామకృష్ణ , లోకేష్ , రాజేష్, సుధాకర్ గౌడ్, శివ, రాజ గౌడ్ , కిరణ్ , రాజుగౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉండాలి: కలెక్టర్

కందనూలు : జిల్లాలో అలోపతి వైద్యంతో పాటు ఆయుష్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని,జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో సనాతన వైద్యవిధానమైన ఆయుర్వేదం, పంచకర్మ వైద్య సేవలను ఈనెల చివరి నాటికి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆయుష్ డాక్టర్లను ఆదేశించారు.శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లాలోని ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల డాక్టర్లు, ఫార్మసిస్టులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పి.హెచ్.సి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు వచ్చే ఓ.పి లకు ఆలోపతి వైద్యం తో పాటు ఆయుర్వేద, యునాని, హోమియోపతి సేవలను అందించాలన్నారు. ఆయుష్ డాక్టర్లు జిల్లా ప్రజలకు ఆయుష్ వైద్యాన్ని విస్తరించాలని సూచించారు. గర్భిణీలకు మొదటి,రెండవ ఏ.ఎన్.సి లు శాస్త్ర చికిత్స లేకుండా సుఖప్రసవాలు జరిపించడంలో వీరు సిద్ధహస్తులని తెలిపారు. పీహెచ్సీల్లో నిర్మించిన యోగ కేంద్రాల్లో తప్పనిసరిగా యోగా కార్యక్రమాలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 22 మంది ఆయుష్ వైద్యులు,21మంది ఆయుష్ ఫార్మసిస్టులు ఉన్నారని, సిబ్బంది కొరత కారణంగా ఒకేచోట అన్ని రకాల వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కొన్ని హెల్త్ సెంటర్ల నుండి ఆయుష్ డాక్టర్ల సేవలు వేరేచోటికి మార్చడం జరుగుతుందని కానీ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ అక్కడే ఉంటుందన్నారు. ఆయుష్ సేవలు జిల్లాలో విస్తరించేందుకు కలెక్టరేట్లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయుష్ విభాగాన్ని ఏర్పాటుచేసి నోడల్ అధికారిగా ఆయుష్ సీనియర్ డాక్టర్ గోపాల్ ను నియమించి ఆయుష్ వైద్యుల పనితీరును ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ గోపాల్,తదితరులు పాల్గొన్నాం



## ఇళ్ల స్థలాల పోరాటానికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ- పెంట్లవెల్లి



మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న పేద మహిళలు గుడిసెలను వేసుకున్న పేదలతో బి ఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ నల్లబోతుల వెంకటేష్ నాయుడు సందర్శించి వారితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో 2006వ సం,, లో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం 14:36 ఎకరాల స్థలాని ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు.కానీ ఇప్పటి వరకు వారికీ ఇండ్ల స్థల పట్టాలు ఇవ్వలేదు అని అన్నారు.ఆనాడు కొల్లాపూర్ నియోజకవర్గం ఏలిన జూపల్లి కూడా పేదలను పట్టించుకోలేదు. గుడిసెలు వేసుకొని ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న పేద మహిళలకు బి ఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతూ తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ విద్యారాణి, అసెంబ్లీ అధ్యక్షులు మునిస్వామి, పెంట్లవెల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగశేషి, కార్యదర్శి పాండు పార్టీ సీనియర్ నాయకులు బొల్లి కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులు ప్రారంభం

నవ తెలంగాణ -వంగూరు



మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 60 లక్షలతో సిసి రోడ్లు, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ మరియు ఎంపీపీ నిధుల నుండి మొత్తం 60 లక్షల వ్యయంతో సిసి రోడ్ వేయడం జరుగుతుందని ఎంపీపీ బీమా అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తూ, ప్రతి గ్రామంలో కావలసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తదితర అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ తోడ్పాటు అందిస్తూన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి లాలు యాదవ్ తవిటి నాగేష్ శేఖర్ కుమారు నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ రామచంద్రం శ్రీపతిరావు అంకు సురేందర్ సూర్య నాయక్ జీవన్ లచ్చి నాయక్ తార గ్రామ పెద్దలు టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి ఎమ్మెల్యే భూమి పూజ

ఉప్పునూంతల: మండలం తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎల్లమ్మ గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని గుడికి 5 లక్షల రూపాయలు తన ప్రత్యేకనిధుల నుండి ఇస్తానని అదేవిధంగా చెన్నకేశవస్వామి గుడికి ఎన్ని పైసలు ఖర్చు అయినా దానికి ఒక 5,00,000 లోపు గుడి నిర్మాణం అయ్యేవిధంగా సహకరిస్తానని నెల రెండు నెలల లోపల పని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులను కోరారు. గ్రామంలోని సమస్యలు ఏమున్నా నా దృష్టికి తీసుకురావాలని చెప్పడంతో ఎల్లమ్మ గుడికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బాలరాజు చేశారు. గ్రామ సర్పంచు చేన్నమ్మ. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్లు తిరుమలాపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రణబీర్ సింగ్, లక్ష్మమ్మ, బిఆర్ఎస్ నాయకులు మల్లేషు, నరసింహారెడ్డి, కంసాన్ పెల్లి మాజీ సర్పంచ్ కొట్టే తిరుపతయ్య ఎండి అబ్బు, ఉన్నారు.

## విదేశాలకు తపాలా పార్సెల్ సౌకర్యం ప్రారంభం

కందనూలు : నాగర్ కర్నూల్ తపాలా కార్యాలయంలో విదేశాలకు పార్సెల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా తపాలా అధికారి రవికుమార్ పేర్కొన్నారు శుక్రవారం తపాలా సిబ్బంది ఆధ్వర్యంలో వినియోగదారులకు విదేశాలకు పంపే పార్శీల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో వినియోగదారు లు విదేశాల్లో ఉండే తమ బంధువులకు ఇతర అవసరాలకు తపాలా ద్వారా పార్సిల్ పంపుకునే వెసులుబాటును తపాలా శాఖ ఈనెల ఒకటి నుంచి అమలు చేస్తుందన్నారు నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తపాలా అధికారి రవికుమార్ అవగాహన కల్పించారు కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ అశోక్ కుమార్ తపాలా సిబ్బంది జగన్ గోవింద్ శివకుమార్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన ఎన్వి ఫౌండేషన్ చైర్మన్



కోడేరు. మండలంలోని బావాయిపల్లి గ్రామానికి చెందిన దేవరపాగ బొక్కలయ్య ఆహ్వానం మేరకు వారి కూతురు పవిత్ర పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో ఎన్ వి ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఇంజమూరి కురుమయ్య యాదవ్, దేవరపాగా రాజశేఖర్, దేవరపాగా కురుమయ్య నరసింహ, రాజు యాదవ్, చంద్రశేఖర్, చెన్నయ్య, మశయ్య తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ

నవతెలంగాణ -కందనూలు

వికలాంగులకు రాజకీయ నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, దేశవ్యాప్తంగా అంత్యోదయ కార్డులను వికలాంగులకు అందించాలని, దేశవ్యాప్తంగా వికలాంగులకు పదివేల రూపాయల పెన్షన్ అందజేయాలని, పెరిగిన వికలాంగుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ అనుభవించాలని డిమాండ్ తో దేశవ్యాప్తంగా 10వేల మంది వికలాంగులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎన్.పిఆర్.డి. వికలాంగుల సంఘం నాగర్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు దార్ల శ్రీనివాసులు శుక్రవారం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 3వేల మంది వికలాంగులు ఈ ధర్నాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు జిల్లా నుంచి వికలాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పార్లమెంట్ అధికార ప్రతినిధిగా రమేష్ కొప్పుల

నవతెలంగాణ -కందనూలు

తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి వివిధ జిల్లా కమిటీలు వేయడం జరిగినది తెలుగుదేశం పార్టీలో ఒక బాధ్యతగా కష్టపడి పార్టీ కొరకై పార్టీలో పని చేసిన వ్యక్తులకు రాష్ట్ర కమిటీ గుర్తించి వారికి కొత్తగా పదవి బాధ్యతలు అప్పజెప్పడం జరిగినది ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కొందరిని ఎంపిక చేయడం జరిగింది. అందులో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా రమేష్ కొప్పుల నాగర్ పార్లమెంట్ కార్యదర్శిగా ఎండి జాపరును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రమేష్ కొప్పుల మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నన్ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ కార్యదర్శిగా ఎండి జాఫర్ నియమించి నందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్యులు నారా చంద్రబాబు నాయుడు ,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి పొలిటి బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కి మరియు నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులు శ్రీ రాములు కి అలాగే పార్టీలో మాతో పాటు పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికై కృషి చేస్తానని తెలిపారు.

## జీఓ58, 59 ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

- సిఎల్ఎ ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్



కందనూలు : ఒ.యం.ఎస్.నెంబర్ 58, 59 ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సి.ఎల్. ఎ ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహి ంచారు. జి.ఒ 58,59, 76 ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం, ధరణిలో ఉన్న పెండింగ్ కేసులు, ఇబ్బందులు, కొత్తగా వచ్చిన అప్లికేషన్ ల పై చర్చించి పలు సూచనలు చేశారు. జి. ఒ 58, 59 ద్వారా వచ్చిన దరఖాస్తులలో ఒక లక్ష రూపాయల లోపు, , పది లక్షల రూపాయలకు పైన వసూలు చేయాల్సి ఉన్న వాటిపై ప్రత్యేకంగా చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.... నాగర్ కర్నూలు జిల్లాలో ధరణి పోర్టల్ లో ఇప్పటి వరకు 53311 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, పరిష్కరించాల్సిన ఫిర్యాదులు కేవలం 9291 మాత్రమే ఉన్నాయని, వాటిని సైతం సకాలంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణి లో కొత్తగా ప్రవేశపెట్టిన మొద్యుల్ వల్ల చాలా సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు దొరికిందని తెలిపారు. లక్ష రూపాయల లోపు, 10 లక్షల రూపాయలు పైన వసూలు చేయాల్సిన జి. ఒ 58, 59 దరఖాస్తులు నాగర్ కర్నూలు జిల్లాలో పెండింగ్ లో లేవని, కొత్తగా 379 జీవో 59 క్రమబద్దీకరణకు దరఖాస్తులు వచ్చాయని వాటిని కూడా రానున్న వారంలో నోటీసులు అందజేసి వెరిఫికేషన్ తర్వాత కమబద్రీకరణకు పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.స్పందించిన ప్రధాన కమిషనర్ మిస్సింగ్ సర్వేలు పరిష్కరించేందుకు కలెక్టర్లకు అధికారం ఇవ్వడం జరిగింది కాబట్టి అలాంటి సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్ లు, సక్సేశన్ లు ధరణి ద్వారా వచ్చే ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, సెక్షన్ సుపరిండెంట్ చంద్రశేఖర్, ఆర్డీవోలు నాగలక్ష్మి హనుమాన్ నాయక్ రాజేష్ కుమార్ బాలరాజ్, ఈడియం నరేష్, ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు.
- జిపి కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు
- జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె
- ప్రజా సంఘాల నాయకులు



నవతెలంగాణ -వంగూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే సమ్మెను విరమింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు, సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వంగూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజు సమ్మె చేస్తున్న శిబిరాన్ని సందర్శించి వారు మాట్లాడారు అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ వలన కేంద్ర ప్రభుత్వం చేత అవార్డులు పొందిందని వాళ్ల సమస్యలను పరిష్కరించడం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 11వ పిఆర్సి ప్రకారంగా 15,500 నుండి 19500 రూపాయలు వేతనాలు నెలకి ఇవ్వవలసి ఉండగా దాన్ని అమలు చేయడం లేదని అన్నారు. వంగూరు జడ్పీటీసీ సభ్యులు కెవిన్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి ఐకెపి వివో ఎల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మొగులాల్ ఉపాధ్యక్షులు రాఘవేందర్ మండల కార్యదర్శి లింగమయ్య సహాయ కార్యదర్శులు లక్ష్మణ్ జనార్ధన్ శ్రీను రామస్వామి గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర టెంట్ వేసుకొని సమ్మె చేస్తున్నారు, సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఈశ్వర్ , కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టెమ్మ, శ్రీనివాసులు, కార్మికులు ఈశ్వరమ్మ, చెన్నమ్మ, ఈశ్వర్, లక్ష్మి, కాసిం, అలివేల, కృష్ణయ్య, పెంటమ్మ, పెద్ద రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతున్నట్టు మండల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు నిరంజన్ కొండయ్య నాయకులు శంకర్ పర్వతాలు విద్యాసు ఈశ్వరయ్య సుల్తాన్ కార్మికులుపాల్గొన్నారు.

కొల్లాపూర్ : గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు టెంట్ వేసుకొని సమ్మె చేశారు. కార్యక్రమలో సీఐటీయూ నాయకులు ఈశ్వర్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం మల్లేష్. బాలస్వామి. మల్లయ్య. సత్యం. కృష్ణయ్య. చంద్రమ్మ. రాఘవేందర్. వెంకటేష్. బాలరాజ్. పరమేష్. నరసింహ. మాబు. కార్మికులందరూ పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె ఆగదని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ అన్నారు.పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రెండవ రోజు జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ మండల అధ్యక్షులు ఎండి సైదులు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్య దర్శులు రాములు,రామకృష్ణ, పెంటయ్య, ఉపాధ్యక్షులు వెంకటలక్ష్మయ్య, పార్వతమ్మ, రాజు , కార్మికులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల :మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం సమ్మె నిర్వహించారు. సమ్మెకు సిఐటియు జిల్లా సహకార సంఘం కార్యదర్శి ఎస్ మల్లేష్ మద్దతు పలికారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రెండవ రోజు సమ్మె కార్యక్రమంలో భాగంగా శాయిన్ పల్లీ సర్పంచ్ అవంతి సమ్మెకు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మండల అధ్యక్ష కార్యదర్శులు వెలుగొండ రాములు బొల్లం మల్లేష్ రామకృష్ణ శంకర్ ఖతాల్ స్వామి దస్తగిరి మైబుబీస్ రాములు సాయిలు సురేష్ నాగలక్ష్మి బంగారమ్మ శశికళ మణెమ్మ శంకరమ్మ వెంకటమ్మ వెంకటయ్య బుచ్చయ్య కొండయ్య పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేట పట్టణంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు జి వేమయ్య, కార్యదర్శి ఎం బాలస్వామి, గంగయ్య, పరమేశ్వర్, వెంకటేశు, మల్లేష్, హుస్సేన్ మహిళలు హుస్సేనమ్మ, చంద్రమ్మ, పద్మమ్మ, భారతమ్మ వెంకటమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రజిత, సైదమ్మ, శివలీల, సిఐటి జిల్లా సహ కారదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేట :గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇచ్చి పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె రెండు రోజులో భాగంగా తిమ్మాజీపేట మండల కేంద్రంలో శుక్రవారం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు రమేష్ వెంకటయ్య సూర్యం బాలరాజు సురేందర్ మల్లికార్జున్ కృష్ణయ్య రమేష్ సూర్యం పాల్గొన్నారు.

కోడేరు :గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కోడేరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సాయిబాబు, గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.

తాడూరు : మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె రెండో రోజు విజయవంతంగా జరిగింది ఈ సందర్భంగా సింగిల్ విండో మాజీ చైర్మన్ దిండి వెంకటరామిరెడ్డి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా రెండు క్వింటాల బియ్యాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న , కార్మికులు వెంకటరామిరెడ్డి, సుబ్బయ్య ఆనంద్, బాలయ్య ఎల్లయ్య, వెంకటయ్య ,రాముడు కృష్ణ పాల్గొన్నారు.

కోడేరు. : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరి ంచాలని కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేశారు. కోడేరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు రెండవ రోజు సమ్మె చేస్తున్న కార్మికులకు తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పి. శివశంకర్ వరప్రసాద్ కోడేరు మండల కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో జేపీ కార్మికులు పాల్గొన్నారు

కల్వకుర్తి :గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి రెండవ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన దీక్ష శిబిరం వద్దకు వచ్చి కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, నాయకులు మహేష్, శంకర్, పరుశరాములు, చంద్రయ్య, కృష్ణయ్య, మంజుల, కృష్ణమ్మ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు గణేష్, సిద్దయ్య, నిరంజన్ గౌడ్, రవి, మల్లయ్య, మద్దిలేటి,ఎల్లమ్మ, చెన్నమ్మ రేణుక, పాల్గొన్నారు.







## రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వాలి

- బ్యాంకుల ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

అచ్చంపేటలో..





అచ్చంపేట : వ్యవసాయం సాగు పెట్టుబడి కోసం ఎకరాకు 5.వేల రూపాయల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది .కానీ ఆయా బ్యాంకు అధికారులు రైతుల ఖాతాలు ఓ ల్డ్ లో పెట్టి డబ్బులు తీసుకోకుండా రైతులను. ఇబ్బందులు పెడుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్ అన్నారు శుక్రవారం పట్టణంలోని ఎస్బిఐ , ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ బ్యాంకుల ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసయ్య యాదవ్ ,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి , మాజీ ఎంపీపీ రామనాథం , నాయకులు రాఘవులు, ఖాజా తదితరులు ఉన్నారు.

బల్మూరు : రైతుబంధు పథకం కింద రైతులకు జమైన డబ్బులను బ్యాంకు అధికారులు ఇవ్వకుండా, రైతుల అకౌంట్లను హోల్డ్ లో పెట్టి రైతులను ఇబ్బందుకు గురి చేయడానికి నిరసిస్తూ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్యాంకుల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు బల్మూర్ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, మండల పార్టీ అధ్యక్షులు , మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, రామ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు, సంపంగి రమేష్, శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, మశన్న, ఖదీర్, సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, కాశన్న యాదవ్, నర్సింగ్ రావ్, సుధాకర్ గౌడ్, మరియు యూత్ కాంగ్రెస్ సాయి, బొలిగే వెంకటయ్య రాజేష్, వెంకట్ స్వామి మరియు రైతులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండలం వెల్టూరు గ్రామంలో శుక్రవారం డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఉప్పునుంతల మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి సూచన మేరకు రైతు దీక్ష అనగా ప్రభుత్వం అందించిన పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం వారి ఖాతాలను హోల్డ్ లో పెట్టినందుకు నిరసనగా మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుండెమోని శ్రీశైలం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రహలదు,సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, అబ్బు,శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

బల్మూరు లో..



## ఆర్బిఎస్కేలో మెడికల్ ఆఫీసర్లుగా ఆయుష్ డాక్టర్ల దరఖాస్తులకు ఆహ్వానం



కందనూలు : రాష్ట్రీయ బాలస్వాస్థ్య (ఆర్.బి.యస్.కె) కార్యక్రమంలో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ కింద 9 మెడికల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నేటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకు జిల్లాలో అర్హత కలిగిన ఆయుష్ డాక్టర్లు దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, నాగర్ కర్నూల్ వారి ఆదేశానుసారము జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమము (%క్షమీఖ%) కింద ఈ దిగువ తెలిపిన ఉద్యోగాలను ఒక సంవత్సరం కొరకు కాంటాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు ఆయుష్ వైద్యాధికారి (పురుషులకు 04 అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు వివరాలకు “www.nagarkurnool. telangana.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తులు చేసుకుని, నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని రెండు అంతస్తులోని యస్ 26 నెంబర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము యందు దరఖాస్తు చేసుకొనుటకు నేటి నుంచి ఈ నెల 13వ సాయంత్రం 5.00 గంటల వరకు. (అన్ని పని దినాలలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే



తెలకపల్లి : నవజాత శిశువు గుండె సంబంధిత వ్యాధి చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మరొకసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని కారువంగా గ్రామానికి చెందిన చింత సైదమ్మ పరశురాములు దంపతులకు గత నెల 26న మగ బిడ్డ జన్మించాడు పుట్టుకతోనే బాలుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వెంటనే స్పందించి నవజాత శిశువు ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ గాజుల లక్ష్మీదేవి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి గ్రామ సర్పంచ్ గ్రామ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరంలో 242 మందికి పరీక్షలు

కల్వకుర్తి : మండల పరిధిలోని గుంటూరు గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 242 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. షుగర్, బిపి, వాతం, కాళ్ల నొప్పులు తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కామినేని ఆసుపత్రి డాక్టర్లు రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, లక్ష్మయ్య పురం శేఖర్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## 17న పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర

కల్వకుర్తి టౌన్ : పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని సిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహారావు కోరారు. కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం సంకల్పయాత్ర గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం వల్ల 1,72,000 మంది ఉద్యోగులకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈనెల 17న నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే సంకల్ప యాత్రలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు నెహ్రూ ప్రసాద్, మల్లేష్, రాజేందర్, నరేష్, రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

అచ్చంపేట : ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్ను గుజరాత్ హైకోర్టు విచారణకు స్వీకరించకుండా తిరస్కరించింది.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ.. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ని నిరసిస్తూ.. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్, మండల మహిళ కాంగ్రెస్ సంఘం అధ్యక్షురాలు సుశీల, కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ , యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అజయ్ యాదవ్, నాయకులు రామనాథం కటకం రఘు ఉన్నారు.

ఉప్పునుంతల : అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో...టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గారు మరియు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉప్పునుంతల మండల కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్ ను గుజరాత్ హై కోర్ట్ విచారణకు స్వీకరించకుండా తిరస్కరించింది.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ.. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ని నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి , జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాత్లావత్ కృష్ణ , మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాందాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్‌సింగ్,సి హెచ్ శ్రీను, జైపాల్,రామస్వామి, లక్ష్మయ్య,తిరుపతి, శ్రీను, నిరంజన్,విష్ణు,రేణయ్య సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నూతన నియామకాలు చేపట్టాలి

కందనూలు : బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ను కలిసి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098(111) భర్తీల అవక తవకాల గురించి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన విడుదల చేసిన చైల్డ్ లైన్ ఔట్సోర్సింగ్ 8 ఉద్యోగాలకు గాను దాదాపుగా 290మంది దరఖాస్తు చేసుకోగా, 24నుంచి30 మందిని మెరిట్ వైస్ గా సెలెక్ట్ చేశారు. ఇంటర్వ్యూ కండక్ట్ చేసి 8 మందిని ఫైనల్ చేయవలసి ఉన్నది. ఈ ప్రక్రియ జూన్ 30 తారీఖు నాడు జరిగినది. ఇంటర్వ్యూ తప్ప మొత్తం ప్రక్రియ వాట్స్ ప్ గ్రూప్ లో జరగడం గమనార్హం. దీనివల్ల అర్హత అనుభవం ఉన్న అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. ఏ మాత్రం అనుభవం లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టారు. గతంలో నియామకాలో ఇలాగే అవక తవకాలు జరిగాయని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, ఉద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

కొల్లాపూర్ రూరల్ : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి అధ్వర్యంలో కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు. కొల్లాపూర్ మండలం కుడికిళ్ల గ్రామం వివిధ పార్టీల చెందిన 15 మంది యువకులు నేడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గారు వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారితో పాటు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## లారీ- బైకు డీ: వ్యక్తి మృతి

ఉప్పునుంతల : మండలానికి చెందిన ఉప్పునుంతల విష్ణు(46) కందుకూరు, అత్తగారి ఇంటి నుంచి శుక్రవారం తన స్వగ్రామం అయిన ఉప్పునుంతలకు బైకుపై వస్తున్న రాత్రి ఎనిమిది గంటల సమయంలో మార్గమధ్యలోనే వెల్దండ పరిధిలో పెద్దాపురం స్టేజి వద్ద ముందు పోతున్న లారీని వెనక నుంచి అదుపుతప్పి హోండా షైన్ వెహికల్ నెంబర్ టిఎస్ 31 హెచ్ 4038 బైకుతో ఢీ కొట్టి విష్ణు అక్కడికక్కడనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు విష్ణు ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించేవాడని గ్రామస్తులు తెలిపారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 శనివారం 8 జూలై 2023

## సీడ్ పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్



**జోగులాంబ గద్వాల :** సీడ్ పత్తి పంటలు వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ ప్రాంత సీడ్ పత్తి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు సాగుచేసిన సీడ్‌పత్తి ఎర్ర తెగులు సోకి రైతులు భారీ మొత్తంలో నష్టపోయారన్నారు. గత 30 సంవత్సరాలు నుంచి బీటీ సీడ్ పత్తి 40వేల ఎకరాలలో సాగు చేస్తున్నారన్నారు. 2015 16 సంవత్సరంలో ఎర్ర తెగులు సోకి దాదాపు 57 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందన్నారు. 2017 18 సంవత్సరంలో రైతులు పంటలు నష్టపోవడం జరిగిందన్నారు. దీంతో గతంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు న్యాయం చేయాలని పోరాటం చేసినట్లు గుర్తుచేశారు. ఈ సంవత్సరం కూడా ఎర్ర తెగులు సోకి వేల ఎకరాలలో పంటలు నష్టం జరిగిందన్నారు. ఒక్కో రైతు ఎకరానికి రూ.50 వేల దాకా పెట్టుబడి పెట్టి నష్టపోయారని పేర్కొన్నారు. సీడ్ పత్తి పంటలకు పుప్పడి రావడంలేదని, దీనిపై కంపెనీలతో మాట్లాడి సమగ్రమైన విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. బీమా సౌకర్యం కల్పించాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 50,000 పరిహారం చెల్లించాలని, సీడ్ పత్తి ప్యాకెట్ ధర రూ.700 పెంచాలని, రైతులకు ఎకరానికి పెట్టుబడి సహాయం రెండు లక్షలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాటన్ జిన్నింగ్ ఖర్చులు కంపెనీ భరించాలని, కంపెనీలు రైతులతో నేరుగా అగ్రిమెంట్ చేసుకోవాలని రైతులు రైతు సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏదన్న , నరసింహ , శివన్న , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం

**గట్టు :** మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి బోయిలగూడెం వరకు బీటీ రోడ్డు పనులను వైస్ ఎంపీపీ మేకల సుమతితో కలిసి ఎంపీపీ విజయ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బీటీ రోడ్డు నిర్మాణంతో అంతంపల్లి ,లింగాపురం , బోయల గుడం గ్రామాలకు మండల కేంద్రానికి వెళ్లే రోడ్డుకు లింకుగా ఏర్పడు తుందన్నారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రాన్ని కూడా వెళ్లడానికి అనువుగా రవాణా సౌకర్యం ఏర్పడుతుందన్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో , లింగాపురం సర్పంచ్ సూర్య గౌడ్, బోయలగూడెం సర్పంచ్ రాణి వీరేశ్ గౌడ్ , ఎం రామాంజ నేయులు, మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ,వేమారెడ్డి కాసిం భీమేష్ ,జయరాం గౌడ్, ఎండి బడే సాబ్ రఘునాథ్ రెడ్డి వీరేష్ గౌడ్,ఖాసీం ,ఖాజా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసన



**జోగులాంబ గద్వాల :** రాహుల్ గాంధీని అక్రమ కేసులతో ఇబ్బందులు గురి చేస్తున్న బీజేపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ఎంపీ పదవికి అన్‌అర్హత వేటువేసి ప్రతిపక్షాల గొంతునొక్కడం అనేది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ప్రజా వ్యతిరేక వైఖరి ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరి ఇలాంటివి ప్రజాస్వామ్యంలో ఉండకూడదని అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ఒక ఎంపీని ఏదో ఒక చిన్న మాట చెప్పినందుకు కోసం రాజకీయంగా మొత్తానికి దూరం పెట్టాలని ఉద్దేశంతో చేస్తున్న పనిలా కనబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ఎంత తొక్కలని చూస్తే దానికన్నా ఎక్కువ ఎదుగుదల కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ , జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కిఫాయత్, టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాము, కాంగ్రెస్ టౌన్ జనరల్ సెక్రెటరీ జంగిర్, ఇలియాస్, రమే ష్, ఖాజా, విరేష్, మైనుద్దీన్,బీసన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుదాం

- జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్



**గట్టు/మల్దకల్ :** ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుదామని జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని గట్టు, మల్దకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...గత 29 ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం 29 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమని అన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతి పెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని అన్నారు.అలాగే మానవతా దృక్పథంతో గుండె జబ్బుల చిన్నారుల కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల కోసం, తెలంగాణ అమరవీరుల కోసం, హత్యలకు అత్యాచారాలకు గురైన మహిళల కోసం ఇలా ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిం దన్నారు. ప్రస్తుతం అనాథ పిల్లల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. మాదిగల కోసమే పోరాటం ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేస్తుందని అన్నారు. ఆయా కార్యక్రమంలో మిట్టదొడ్డి ఇమ్మనేయులు, మోషన్న,బల్గెర ముక్కెరన్న,బల్గెర ఏసన్న,గోపాల్, యోహాను, నర్సిములు,అంజనేయులు,రాజేష్,చిన్న తిమ్ములు, ఐజ ఆంజనే యులు. అడ్డకుల మోష మాదిగ. తిమ్మప్ప.గట్టు ఏసన్న. ఇమ్మనేయులు. ముక్కెరన్న. మాన్యం. ఎలీషా.శంకర.పరుశరామ్. రంజిత్. కోళ్ల మహేష్. డాన్. శ్యామ్. సంధ్య గోపాల్. గోకరి.కొమ్మవారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



**కృష్ణ :** ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సభ్యులు బీ. తేజ, నాయకులు కలిసి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీ తేజ మాట్లా డుతూ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మందకృష్ణ మాదిగకు 59వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని, ఆ విజయం కొరకు మాదిగలంతా చిత్తశుద్ధితో పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయ కులు బీ వెంకటేష్, కావలి అనుమంతు, ఏ. జిందప్ప, బీ. అంజప్ప, నాగప్ప, అయ్యప్ప, డీ. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్లు : కలెక్టర్ వల్లూరు క్రాంతి

**జోగులాంబ గద్వాల :** రైతుల పక్షాన ఉన్న కంపెనీలతోనే అగ్రిమెంట్లు ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం నూతన ఐ డీ ఓ సీ సమావేశం హాల్‌లో వ్యవసాయ అధికారులు, సీడ్ కంపెనీ , అర్గానిజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కంపెనీలు, ఆర్గనైజర్ సమన్వయంతో రైతులకు నాణ్యమైన సీడ్ అందించేందుకు ప్లాన్ ఉండాలని, మీ ప్రొడక్షన్ ప్లాన్ సంబందిత శాఖకు తెలుపాలని పేర్కొన్నారు. ఏ రైతు ఎన్ని ఎకరాల్లో ఎంత సీడ్ వేస్తారనే సమాచారం ఉండాలని అన్నారు. వానాకాలం పెట్టినటువంటి సీడు పత్తి విత్తనాలు మే చివరి వారంలో కాకుండా మార్చి, ఏప్రిల్ నెలలో విత్తనాలు వేసినందున మొలకెత్తిన మొక్కలకు ఎర్ర తెగులు సోకి, సుంకు (పుప్పొడి) రాకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సీజన్‌లో పత్తి వేసి రైతులు నష్టపోకుండా విత్తన సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత సీడ్ కంపెనీ ప్రతినిధులు, ఆర్గా నైజర్లకు ఉందన్నారు. తీవ్ర సమస్య ఉన్నపుడు కంపెనీ యాజమాన్యం రాకుండా కింది స్థాయి ఉద్యోగులు రావడమేమిటని ప్రశ్నించారు. ఆర్గనైజర్ లు, కంపెనీలపై రైతులు ఆధారపడి ఉన్నారని, 30 సంవత్సరాల నుంచి రాణి సమస్య ఇపుడొచ్చిందని, శాఖ తరపున కంపెనీలు శ్రద్ధ తీసుకొని ఏ కంపెనీ ఎన్ని ఎకరాలకు విత్తనం ఇచ్చారు..ఎంత నష్టం పోయారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఈఓలను టీం గా ఏర్పాటు చేసి ఎంత నష్టం జరిగిందని అంచనాతోకూడిన వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, వ్యవసాయఅధికారులు , అర్గనైజర్లు, సీడ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు పరిష్కరించాలి

- రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్





**జోగులాంబ గద్వాల :** ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్‌లు, రెవెన్యూ అధికారులు, తాహసీల్దార్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జీఓ 58, 59, 76, 118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ జీఓ 59 కింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపుచేసేలా చూడాలని సూచించారు. జీఓ 59 కింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్ధిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. జీఓ 58 కింద గతంలో 20 వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని, దీనిని 2 రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్ లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020 కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58 కింద 1,20,357 జీఓ 59 కింద 57,661, జీఓ 76 కింద 11, 810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల పూర్తి చేయాలని అన్నారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మాడ్యుయేషన్లను అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో చేరిన నకిలీ సర్వే నెంబర్లు, డబుల్ సర్వే నెంబర్లు పరిష్కరించేందుకు మాడ్యుల్ తాహసీల్దార్ లాగిన్‌లో జత చేశామని, కంపెనీలకు మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలలో తప్పులుంటే సవరించే అధికారాన్ని కలెక్టర్ లాగిన్ లో అందించామని, ఆధార్ సీడింగ్ సమయంలో పొరపాటు వల్ల ఒకరి భూమి మరో వ్యక్తికి అనుసంధానమైందని, దీని నివారణకు తాహసీల్దార్ లాగిన్‌లో అవకాశం కల్పించా మన్నారు. నాలా కన్వెర్షన్ భూములు, ప్రభుత్వ భూముల్లో, ఇంటి జాగా లలో మిస్సింగ్ సర్వే నెంబర్లకు సర్వే నెంబర్ల కేటాయింపునకు ఏర్పాటు చేశామని, రైతు భూమిలో కొంత అమ్మినప్పుడు తన ఖాతాలో విస్తీర్ణం తొలగిపోలేదని, అలాంటి వాటిని సవరించేందుకు కలెక్టర్ లాగిన్ లో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆర్.ఎస్.ఆర్ ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పై ఉన్న 12,546 కేసులను మండలాల వారీగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్ లు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ, చీర్ల శ్రీనివాస్, ఆర్డీఓ రాములు , కలెక్టరేట్ ఏఓ యాదగిరి, సూపరింటెండెంట్ రాజు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఎం సీనియర్ నాయకులు భరత్ కుమార్ , సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పీ. ఆంజనేయులు










**మగనూర్ :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మాగనూరు మండల కేంద్రంలో చేపట్టిన గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు భరత్ కుమార్ , సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పీ. ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ పిలుపు మేరకుయూనియన్లు ఇచ్చిన డిమాండ్స్ కనీస వేతనం రూ. 19000 ఇవ్వాలని, కారోబార్ ,బిల్ కలెక్టర్ , స్పెషల్ స్టేటస్ కింద సహాయ కార్యదర్శులుగా నియమించాలని , గ్రామపంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, వయస్సు మీద పడిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేష్, వెంకటప్ప, సురేష్, భీమ్ రాజ్, హరిఫ్, మొగు లప్ప, రఘు, రాజేంద్ర, నారాయణ, నాగప్ప, మారెప్ప, లక్ష్మి, మారెమ్మ, రాజు పాల్గొన్నారు.

**మరికల్ :** మండల కేంద్రంలో శుక్రవారం రెండవరోజు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెను ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి పీ రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ యంత్రాంగం తొలగిస్తామని బెదిరింపులకు గురిచేయడం సరికాదని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ పౌరులు సమ్మె చేసుకునే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి కార్మికులను పర్మినెంట్ చేసి ప్రత్యేక బడ్జెట్ నీది కేటాయించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని రద్దుచేసి పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేసి ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్ స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కాశప్ప,జీ. బాలయ్య, మండల నాయకులు ఎక్లా స్పూర్ బుచ్చన్న, చిత్తనూరు బాలప్ప, ఆంజనేయ లు, చెన్నయ్య, నరసి ంహులు ,తిలేరు వెంకటయ్య, విజయ్ ,రమంజి , మరికల్ కురుమక్క, సరోజ, మండలంలోని పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**మల్టీపర్పస్‌విధానాన్ని రద్దు చేయాలి**
**- పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి**

**మల్దకల్ :** మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి హరీష్ , ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీ వర్కర్స్ సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమములో భీమన్న, బీమేష్, గోవింద్ , వెంకటేశ్, బుడ్డన, శాంతన్నా పాల్గొన్నారు.

# 16న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర



**జోగులాంబ గద్వాల :** రాష్ట్ర శాఖ పిలుపు మేరకు .. తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు – ఓపీఎస్ పునరుద్ధరణ అనే ఏకైక లక్ష్యంతో జూలై 16న అలంపూర్ నుంచి ప్రారంభ మయ్యే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్లను, కరపత్రాలను గద్వాల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం, జిల్లా విద్యా శాఖ కార్యాలయం, జిల్లా పశు సవర్ధక శాఖ , జిల్లా పంచాయతీ కార్యాలయం,ఫైర్ డిపార్ట్మెంట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, జిల్లా సహకార శాఖ కార్యాలయం, రోడ్డు భవనాల శాఖ కార్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం, వ్యవసాయ సాంకేతిక శాఖ( ఏ.టీ.ఎం.ఏ) సీపీఎస్ ఉద్యోగులను జాగృతం చేస్తూ..ఓపీఎస్ ఉద్యోగుల సంఘీభావం కోరుతూ ఆవిష్కరించారు. అలాగే కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సమక్షంలో పోస్టర్లను ఆవిష్కరించారు. జూలై 16న మధ్యాహ్నం 2గంటలకు జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌక్ వద్ద మీటింగ్ లో జరిగే ఈ రథయాత్రకు జిల్లాలోని సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యా యు లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాట్లా డుతూ రాష్ట్రంలో 1,72,000 మంది సీపీఎస్ ఉద్యో గ, ఉపాధ్యాయులకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్న కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ను రద్దుచేయాలని నాయకులు కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఆరో రాష్ట్రంగా, దక్షిణ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్షించారు.టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చన్న,రాష్ట్ర సహా అధ్యక్షుడు విష్ణు,జిల్లా విద్యా శాఖాధికారి సిరాజ్జుద్దీన్ , ఇందిరా , గద్వాల ఎంపీడీవో చెన్నయ్య డీఎంహె చ్ఓ డా. శశికళ, డా. స్రవంతి, ఎస్టీవో వెంకట్ రెడ్డి, జిల్లా కోశాధికారి వన్నవడ రమేష్, టీఎన్జీవో నాగా ర్జున గౌడ్, భీమన్న, బీజాపూర్ ఆనంద్, పీఆర్టీయూ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, డీసీఈబీ ప్రతాప్ రెడ్డి , జిల్లా ఉపా ధ్యక్షులు పాల్వాయి లక్ష్మి నారాయణ, ఎల్ల స్వామి, జిల్లా కార్యదర్శులు కొండాపురం ప్రతాప్, టెక్నికల్ టీం పరుష రాముడు , జిల్లా ఈసీ మెంబర్ పరుష రా ముడు, గజేంద్ర,వడ్ల నాగరాజు, మోహ న్ పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు : ట్రాఫిక్ ఎస్సై



**జోగులాంబ గద్వాల :** మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే జైలు శిక్ష అని గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ.కె సృజన ఆదేశాల మేరకు శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి పట్టుబడిన 20 మంది వాహనదారులకు ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ... మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం తాగివాహనా లు నడపడంతో స్వయంగా ప్రమాదాలకు గురవడంతో పాటు ఇతరులను ఢీకొనడం ద్వారా అమాయకులు ఇబ్బందులు పడాల్సి వస్తుంద న్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి రెండోసారి పట్టుబడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దుచేసేందుకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. ర్యాస్, త్రిబుల్ రైడింగ్‌తో ఎకువశాతం రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనం యొక్క ధ్రువీకరణ పత్రాలు వెంటే ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ ఎస్ఐ మద్యం తాగి వాహనాలు నడిపిన వారిచేత ఇంకెప్పుడు మద్యం తాగి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**మల్దకల్ :** ఎస్సైగా పనిచేసిన శేఖర్ సీసీ కుంటకు బదిలీ కావడంతో ఎస్ఐ శేఖర్ దంపతులు శుక్రవారం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికీ దేవాలయ చైర్మన్ ప్రహ్లాద రావు, అర్చకులు దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాన్ని బహుకరించారు. మల్దకల్ ఎస్సైగా పనిచేసి అందరి మన్ననలు పొంది కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రహల్లాద రావు, అర్చకులు ఎస్ఐ శేఖర్‌ను ఆశీర్వదించారు.

## అధికారుల పరిశీలన



**ఉండవల్లి:** స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ స్టేట్ అధికారులు గ్రామ పంచాయతీని శుక్రవారం పరిశీలించారు. తడి,పొడి చెత్తను శుభ్రపరిచే విధానం పరిసరాలపై ప్రత్యేక దృష్టి గ్రామపంచాయతీ తనిఖీని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ పీ ఓ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో అంజిరెడ్డి , మండల పంచాయతీ అధికారి పద్మావతమ్మ, కార్యదర్శి అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలాగే మనవపాడు మండలంలోని చంద్రశేఖర్ నగర్ కల్వకుంట్ల. చెన్నుపాడు గ్రామాలను స్టేట్ అధికారులు రమణ, జిల్లా అధికారి వెంకట్ రెడ్డి మండల స్థాయి అధికారులు పరిశీలించారు. గ్రామాల్లోని తడి పొడి చెత్తను వేరు చేసి వర్మ కంపోస్ట్ ఎరువులు తయారు చేయాలని ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు గ్రామ పంచాయతీల రికార్డులు, లావాదేవీలను పరిశీలించారు. ఎంపీడీవో రమణా రావు పంచాయతీ రాజ్ అధికారి అంజిరెడ్డి , పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని ధర్నా



**మరికల్ :** మరికల్ మండలంలోని ఎగ్లాస్పూర్ గేటు దగ్గర ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని చేపట్టిన ధర్నా శుక్రవారంతో 7వ రోజుకు చేరుకున్న సందర్భంగా పాలమూరు అధ్యయన వేదిక, నారాయణపేట జిల్లా కన్వీనర్ వెంకట్రాములు హాజరై ధర్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోయిల్‌సాగర్ ఆయకట్టుతో రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు.కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద పదివేల ఆయకట్టుగా ఉంటే దానిని ఎత్తిపోతల పథకం కింద 50 వేల ఆయకట్టకు పెంచడం జరిగిందన్నారు . 10 వేల ఎకరాలకు నీరు అందించడం లేదని, కానీ విత్తనాల కంపెనీ నీరు తరలించడం ఎంతవరకూ సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు . అంతే కాకుండా తీవ్రమైన ఆహార ధాన్యాల కొరత, పశువులకు, పశుగ్రాసం దొరకని, స్థితిలు కూడా ఏర్పడతాయని, పర్యావరణానికి పెనుముప్పుగా వాటిల్లిన ఈ కంపెనీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సుదర్శన్, రైతులు బంధం గోపాల్ ,తిరుపతమ్మ, పోలమ్మ, నర్సింగమ్మ ,లక్ష్మమ్మ, బి రాములు ,నరేందర్,ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ. కార్యవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు అందించాలి

**మరికల్:** మరికల్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలకు, పాఠ్య పుస్తకాలు అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. పుస్తకాలు సకాలంలో అందకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలోని కొన్ని మండలాలకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేసిన, నేటికీ మరికల్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలకు పాఠ్య పుస్తకాలను ఎందుకు పంపిణీ చేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి మరికల్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలకు సకాలంలో పాఠ్య పుస్తకాలు సరఫరా చేసేలా చూడాలని కోరారు.